877) లలిత / నీలాంబరి

ప॥ ఒకటిపైనొకటి నీవుపాయాలు।వెకలి నీవిద్యలెల్ల వెల్లవిరి గావా॥

చ॥ సందడి నాచేయి ముట్టి సరసాలాడేకొరకే।పందెమాడవచ్చేవు పలుమారును।
మందలించి నాచేత మాటలాడించవలసి।అందపుగత లడిగే వది నే నెఱగనా॥

చ॥ యేరా నాకుచగిరు లిటు ముట్టేయందుకుగా।హారములు చిక్కుదీసే వది మేలురా।
గోరికొన దాకించే కొరకుగా చెక్కుముట్టి।యీరీతి వేడుకొనే విన్నియు తెలిసెరా॥

చ॥ యీకడ నన్నుగూడే ఇందుకుగా నింతసేసి।యేకతమాడేనంటా నెనసితివి।
పైకొని శ్రీవేంకటేశ బడివాయకుండా న-।న్నాకు మడిచిమ్మనేవు అవురా నీవు॥